నాకు నమ్మకం లేదు

- వి.వి.బి. రామారావు

కాలనీ చుట్టూ ప్రహరీ గోడ. ఎత్తు ఆరడుగులు ఉంటుంది. వెడల్పు ఒక అడుగు. గోడ మీద నిటారుగా నిలబడి చుట్టూ చూస్తున్న బుజ్జిగాడికి ఆ గోడమీద నించి నడిచి నడిచి విసుగొచ్చి పట్టుంది.

ఏదో దీర్ఘాలోచనలో ఉండి పరాకుగా చుట్టూ చూస్తున్నాడు

గోడ అవతల రోడ్డు మీద నుంచి లారీలు రివ్వున సాగి పోతున్నాయి. ఒక లారీలో మొక్కలు చిన్న చిన్న గోలేల్లో ఎక్కడికో వెళ్ళిపోతున్నాయి.

చెంగున గోడ మీద నుంచి క్రిందకి గెంతాడు బుజ్జిగాడు

కాంపౌండు తుప్పలలో నుంచి పరిగెడుతూ ఉంటే ఎవరో పిలిచారు

"ప్రభాకరో ."

ఆగలేదు బుజ్జిగాడు. రంయ్ మని పరిగెడుతున్నాడు

ఆ కాలనీలో తెలుగు వాళ్ళు, బెంగాలీ వాళ్ళు, ఒరియావాళ్ళూ, కన్నడిగులు, మళయాళీలూ, తమిళులూ అంతా వున్నా, ఒరియావాళ్ళ సంఖ్యే ఎక్కువ.

ఒరియా పిల్లలతో ప్రభాకర్‌కి దోస్తీ వాళ్ళు పిలుస్తున్నారు అక్కడ గోళీకాయలాట జోరుగా సాగుతోంది

వాళ్ళ పిలుపు అందని దూరం వచ్చేశాక బుజ్జిగాడు తమ ఇంటి కాంపౌండు వంక మెల్లగా నడుస్తున్నాడు

వెనక నుంచి చంద్రో వచ్చాడు

"నాకు పది గోళీలు కావాలి . రేపు టౌన్‌లోకి వెళ్ళి కొనుక్కుంటా. మళ్ళీ ఇచ్చేసా ఎలానూ నువ్వు ఆటలోకి రావడం లేదు ఇయ్యవూ . " ఒరియాలో అడిగాడు

"నా దగ్గర గోళీలన్నీ అయిపోయాయి... ఓడిపోయాను వాళ్ళు లాక్కున్నారు... నాకు చాలా పని ఉంది " ఒరియాలోనే చెప్పి ముందుకు నడిచాడు ఇంతలో రోడ్డు మీద పడి ఉన్న రెండు పెన్ టార్చ్ సెల్స్ కనబడ్డాయి వంగి తీసి జేబులో వైరూ, చిన్న టార్చి లైటూ బల్బూ తీసి అది టెస్ట్ చేశాడు. బల్బు చిన్నగా వెలిగింది. అవి జేబులో వేసుకుని ఆలోచనలో ఇంటి వంక నడుస్తున్నాడు

చంద్రో వదల లేదు "కాలనీ గోడ వెనకాల పాన్ దుకాణంలో గోళీలున్నాయి కొనుక్కో వెళ్ళు" బుజ్జిగాడికి చిరాకు వేసింది

"కాని నా దగ్గర పైసలు లేవే?"

"ఇదిగో, ఇంద పావలా నానమ్మ ఇచ్చింది.... గెలిస్తే నాకు కొన్ని గోళీలియ్యాలి .."

"ఎన్ని?"

"గెలిచిన వాటిలో సగం. ."

"సరే"

బుజ్జిగాడి దగ్గర నుండి పావలా తీసుకుని చంద్రో వెళ్ళి పోయాడు.

బుజ్జి ఇంటికి రావడమేమిటి మేడ మీదకు పరిగెత్తి అక్క స్కూల్ బ్యాగ్‌లో ఫుట్ రూల్ తీసుకుని కిందకు దిగాడు

అది పద్మ కంట పడింది

"అమ్మా, నా ఫుట్ రూల్ తీసుకు పోతున్నాడే " అని వెంటనే తమ్ముడి మీద చెప్పేసింది

"బుజ్జీ! అక్కదెందుకు తీశావ్ "

"ఇప్పుడే ఇచ్చేసా "

మెట్లు దిగి స్కేలుతో దడి వరకూ పొడవూ, వెడల్పూ కొలుస్తున్నాడు లెక్క సరిగా రావడం లేదు.

స్కేలుతో నేల మీద గుర్తులు వేశాడు క్రిందటి రోజే వాన పడిందేమో మట్టి అంతా తడిగా ఉంది. నిలువునా, అడ్డునా చుక్కలు పెడుతున్నాడు కొద్ది కొద్ది దూరంలో

"అమ్మా, నా స్కేలుతో మట్టిలో గీస్తున్నాడే . . రేపు స్కూల్లో ఎలా? టీచరు కొడుతుంది" పద్మ లబోదిబోమంది

ఏమేమి చెట్లు వేస్తే బావుంటుందా అని ఆలోచించాడు పువ్వుల మొక్కలు వేస్తే పువ్వులు అందంగా ఉంటాయి. నానమ్మ పూజకి పనికి వస్తాయి

పండ్ల మొక్కలు వేస్తే ఎంచక్కా పళ్ళు తినొచ్చు మామిడి చెట్లొక పది జామ చెట్లొక పది నారింజ చెట్లు ఒక పదీ, నిమ్మ చెట్లు – నిమ్మ ఆవకాయ అంటే బాబాకి ఇష్టం ఇలా వేస్తే ఓహో బోల్డు పళ్ళు శలవల్లో తాతగారి ఇంటికి

వెళ్ళినపుడు నేరేడు పళ్ళు తిన్నాడు అవీ బాగానే ఉన్నాయి చెట్టు క్రింద కోసుకో నవసరం లేకుండా బోల్డు బోల్డు పళ్ళు రాలిపడి ఉన్నాయి

అవి చొక్కా ఒడిలోకి ఏరుతుంటే వెధవా బట్టలు పాడవుతాయి ఎక్కువ తింటే కళ్ళు కలకలూ అవీ పశ్చాయని ఎన్నిమార్లు కోప్పన్నాడు అయినా జామపళ్ళు నేరేడు పళ్ళ కంటె బావుంటాయి అవే ఎక్కువ వెయ్యాలి

మామిడి పళ్ళు బోల్డు ఖరీదు అవి ఎక్కువ వేసుకుంటే తినగా మిగిలినవి అమ్మెయ్యవచ్చు నానమ్మ పెట్టే ఆవకాయికి బరంపురం వరకూ వెళ్ళి మామిడి కాయలు తెచ్చుకొనవసరం లేదు విజయనగరం నుంచి అత్త ఆవకాయకి మామిడికాయలు తీసుకు రానవసరం ఉండదు

మామిడి చెట్లే ఓ వంద వేసేస్తే ఆ జాగాలో అలా అలా చుట్టూ తిరుగుతున్నాడు బుజ్జి

ఎక్కడో టార్చిసెల్స్ వెతుక్కుంటూ ఉంటాడనుకున్న బుజ్జి తండ్రి ఐదున్నర గంటలకి బుజ్జిగాడు ఇంటి ముందే కనబడడం ఆశ్చర్యం అనిపించింది

"మీ వాడు కాలనీ కాంపౌండు గోడ మీద పచార్లు చేస్తున్నాడు రావుగారూ కాస్త జాగ్రత్త పడితే కాలో చెయ్యో విరుచుకుంటాడు "

"అవును సార్ అటు పక్క పడితే మరీ ప్రమాదం వచ్చే లారీలూ అవీ అయినా దుందుడుకు వాడు బుజ్జిగాడు మా వాడొకడు వీడికి తోడు సైకిళ్ళు పుచ్చుకున్నారంటే ట్రంకు రోడ్డు మీదయినా ఎలాంటి భయమూ లేకుండా రివ్వున వెళ్ళిపోతూ ఉంటారు "

మరొక తెలుగాయన రావుగారికి చెప్పాడు

"ఏరా బుజ్జీ ఏం చేస్తున్నావ్? ఆ స్కేలెందుకు తీశావ్? దానితో మట్టిలో గీస్తున్నావ్ అది మళ్ళీ పని కొస్తుందా?"

మొక్కలు వేసుకుంటే బావుంటుందని మన ఇంటి ముందు జాగాలో గుర్తు పెడుతున్నాను ఆవకాయకి మనం మామిడి కాయలు కొనుక్కోనక్కర లేదు పద్మకి జామకాయలు ఇష్టం కొబ్బరికాయల చెట్టు వేస్తే నానమ్మ పూజకి ఎంచక్కా కొబ్బరికాయలు కొనక్కర లేదు కదు బాబా పెద్దక్కకి గులాబీలూ, అమ్మ మల్లెలూ మరి కొనక్కరలేదు "

వాడి ముఖంలో ఏదో ఆనందం

"రావ్‌కి నవ్వొచ్చింది వెయ్యి వెయ్యి మంచిదే నేను టౌన్‌లోకి వెళ్ళాలి " అంటూ రావ్ మేడ మీద తన భాగంలోకి వెళ్ళిపోయాడు

మేడ మీద ఉన్న రెండు భాగాలలోనూ తెలుగు కుటుంబాలే ఉంటున్నాయి కింద ఒక భాగంలో గుజరాతీ వాళ్ళు మరొక భాగంలో ఒరియా వాళ్ళూ అంతా ఒకే సంస్థలో పని చేస్తున్నారు ఎవరి మా నాన్న వాళ్ళున్నా క్రింది భాగానికి ఉన్న పశువుల బెడద మీది భాగాలకి ఉండదు ఏ ఆవో వచ్చి మెట్ల దోవలో పడుకోకుండా ఓ దడి ముందుంది నాలుగు భాగాలకీ మేడకీ ముందు కొద్దిగా ఖాళీ స్థలం ఉంది

బుజ్జిగాడి ఆలోచన తెగడం లేదు అమ్మ కంటే మల్లెపూవు లంటే ఇష్టం నాన్నగారు మల్లెపూలు కొంటే నానమ్మ పూజకని కొన్ని తీసేసుకుంటుంది పద్మకి గులాబీలంటే ఇష్టం తన కయితే మామిడి కాయలూ, జామకాయలూ బావుంటా యి

మెట్ల మీద కూచుని ఆలోచిస్తున్నాడు

"ప్రభాకరో ఇవిగో గోళీలు ఆరు గెలిచా నీకు మూడు నాకు మూడు " ఒరియా వాళ్ళబ్బాయి వచ్చాడు

"బావుంది నా మూడూ కూడా నువ్వే తీసుకో ఆరేయ్ చంద్రో మామిడి కాయలు బావుంటాయా జామకాయలు బావుంటాయా?"

"నాకు గంగూరామ్ రొసాగొల్లాలే బావుంటాయి "

వాణ్ణి చూస్తే బుజ్జిగాడికి జాలేసింది

"పోన్లే నువ్వు గోళీలు ఆడి అందరినీ గెలువు మొత్తం వాళ్ళందర్నీ ఓడించెయ్ నా దగ్గర మంచి డబ్బా ఉంది గోళీలు వేసుకోవడానికి బాగుంటుంది అది నీకిస్తా గోళీలు నిండిపోయాక అవన్నీ కొట్టువాడి కిచ్చేసి ఓ బంతి కొంటే ఎంచక్కా ఆడుకోవచ్చు బంతి ఆడే వాళ్ళందరూ తలా ఓ పావలా ఇవ్వాలి అలా డబ్బులు కూడ చేసి బ్యాటు కూడా కొనుక్కుందాం "

చంద్రో ప్రభాకర్ వంక ఎంతో గౌరవంతో చూశాడు నిజమే బంతి, బ్యాటూ కొనుక్కుంటే గోళీ కాయ లాట కంటె చాలా మజా వస్తుంది

–"చీకటిపడినా ఆట పూర్తి కాలేదా, ఒరేయ్ బుజ్జీ ఇక ఇంట్లోకి వచ్చి కాళ్ళూ, చేతులూ కడుక్కుని ఆ హోమ్ వర్క్ చేసుకో "

మీద నించి పిలిచింది ప్రభాకర్ తల్లి

చంద్రో, ప్రభాకర్ ఏమిటేమిటో ఆలోచనలు చేసేస్తున్నారు

"ఒరేయ్ బుజ్జీ అమ్మ పిలుస్తోంది మీదకిరా "

పద్మ వచ్చి స్కేలు వాడి చేతిలోంచి లాక్కుని మీదకి వెళ్ళిపోయింది

"నానమ్మా నానమ్మా నను మంచి మంచి ముక్కలు కొనాలసి చెప్పు పుష్పలూ, కాయ పళ్ళూ కాస్త "

–అసుర సంధ్య వేళ దీపం వెలిగించి స్తోత్ర రత్నావళి చదువుకుంటున్న నానమ్మ వాడి వంక గోముగా చూసింది

పుస్తకాలు ముందేసుకుని కూచుంది సావిత్రి

"ఏరా బుజ్జీ, చదువు నీదా? నాదా? అయిందా కాళ్ళు కడుక్కోవడం "

దేశ సంస్కృతి జాతి జీవన విధానంలో ప్రతిబింబిత మవుతుంది హిందూ సమాజంలో భౌతిక సుఖాల కంటె ఆధ్యాత్మిక విలువల పట్ల మక్కువ ఎక్కువ విదేశీ, పాశ్చాత్య నాగరికత పెరుగుతుండడం వలన భారతీయ తత్వం ఆనందం వంక, సుఖం వంకకు మొగ్గుతోంది డబ్బుతో కొనుక్కోగలిగేది సుఖం

ఈ విషయం పిల్లలకు బోధపడేలా చెప్పాలి తను అది ఎలా మనసుకి హత్తుకునేలా చెప్పాలా అని ఆలోచిస్తోంది తను

కాని ఎందుకో ఉద్యోగం వదలాలని పించడం లేదు కేవలం ఐదు వందల కోసం ఇంత శ్రమా? అదే శ్రమతో పదిమంది పిల్లలకి ఇంట్లోనే పాఠం చెప్పుకుంటే సరిపోతుంది కదా ఈ ఉద్యోగం ఎందుకని రావు చెబుతూనే ఉన్నాడు

తనని తను విశ్లేషించు కుంటోంది సావిత్రి నిజమే ఐదు వందల కోసమే రోజుకి ఆరు గంటల పాటు సరియైన గుర్తింపు లేని స్కూల్లో తను ఉద్యోగం చేస్తోంది

కారణం?



వేణ్ణీళ్ళకి చన్నీళ్ళలా పనికొస్తుందనా?

అలా అనడానికి ధైర్యం చాలదు... భర్త జీతం గాలుగు వేలు.... తమ ఖర్చుల్లో తన సంపాదన సముద్రంలో నీటిబొట్టు లాంటిది.

మరి తనెందుకు చేస్తోంది?

పది మందికి పనికి రావాలనా?... నిజంగా తనలో ంత సేవాదీక్ష ఉంటే జీతాలు సరిగ్గా ఇవ్వలేక గోతున్న బడే కదా! ఊరికే సేవగా జీతం సుకోకుండా చెయ్యవచ్చు కదా!

కాదు.. డబ్బు తనకు కావాలి... నిజంగా కావాలా? ంత అవసరమూ లేదు.

మరి ఎందుకు శ్రమ పడుతున్నట్లు?

ఇంట్లో మడీ, తడీ. ఆచారం, పూజా ఇవన్నీ అంటే నకు తెలియకుండానే ఒక రకమైన విసుగా? సావిత్రి త్తీ పూజలూ, వ్రతాలూ, నోములూ వీటిలో మ్మకం ఉన్నదే–

కాని మడి అంటే చాదస్తం కాదు– మడి అంటే భ్రత. కానీ మడికీ, శుభ్రతకీ, చాదస్తానికీ మధ్య న్న గీతలెంత సన్నటివి?–

సావిత్రికి సుఖం, ఆనందం మధ్య గీత గజిబిజిగా నబడింది.

"అమ్మా.... నీ ఆలోచన లేనా నా లెక్కల సంగతి హూస్తావా?" బుజ్జిగాడు గోముగా అడిగాడు.

"వస్తున్నా... చెయ్యి లెక్క.... రాకపోతే డుగు... ఇంగ్లీషు పాఠం రాశావా?... సైన్స్‌పరీక్షలో క్కువ మార్కు లొచ్చాయని చెప్పావు..."

దేవుడి గది లోంచి వింటూ ఉంది మీనాక్షమ్మ.

"నాకీ లెక్క రావడం లేదు..... నువ్వు చెయ్యి... ను ఆ తరువాత ఎక్కించేసుకుంటా... ఇంతకీ మామిడి చెట్టుకి ఎన్ని కాయలు కాస్తాయి?...."

"ఏమిటీ?"

"మామిడి చెట్టు ఒక్కంటికి ఎన్ని కాయలు స్తాయి?"

"మామిడి చెట్టు లెక్క వచ్చిందా?"

"కాదు. అడుగుతున్నా...."

పరాకుగా బుజ్జిగాడి సైన్సు నోట్సు తిరగేస్తున్న విత్రికి సర్రున కోపం వచ్చింది.

"ఏమిట్రా, వెధవ ఆటలూ నువ్వూ... లెక్కలు య్యరా అంటే మామిడి కాయలూ, గోళీకాయలూ మిటా వాగుడు...."

"శో అయితే నే లెక్కలు చెయ్యను.... నాకు వడం లేదు.... పుస్తకం గిరవాటేసి దేవుడి గదిలోకి ళ్ళాడు బుజ్జి.

"నానమ్మా. కలకండ పెట్టవూ?...."

సావిత్రి కోపం తారస్థాయికి అందుకుంది.

వేలెడంత లేడు. ఈ వెధవకి ఇంత కోపమా?

"ఒరేయ్ బుజ్జీ...." ఆమె చివాలున లేచి దేవుడి దిలోకి వెళ్ళింది.

దళసరి కళ్ళద్దాల లోంచి పుస్తకం లోకి చూస్తూ దో స్తోత్రం మెల్లగా చదువు కుంటున్న ముసలావిడ లేచి బుజ్జిగాడి చేతిలో నైవేద్యం పెట్టిన కలకండ ముక్క వేసింది.

నాకు నమ్మకం లేదే

"ఒరేయ్... బుజ్జీ ముందు ఆ పుస్తకం తియ్యి. అలా గిరాటేశావ్– పుస్తకం అంటే ఏమనుకున్నావ్. సరస్వతీ దేవి తెలుసా? తిన్నగా తీసి కళ్ళ కద్దుకో...." అంది సావిత్రి.

"నే నద్దుకోను."

"తీస్తావా లేదా!"

"నే తియ్యను."

"తియ్యవూ?...."

"తియ్యను."

సావిత్రికి మరి కోపం ఆగలేదు.

"మీరే వాడిని పాడు చేస్తున్నారు." రోషంగా అని దేవుడి కుందులో వెలుగుతున్న వత్తి మీద చెయ్యి పెట్టేసింది....

"వెళ్ళి పుస్తకం తీస్తావా? చెయ్యి కాల్చేసు కోనా?"

"అమ్మా నాకు నమ్మకం లేదే...." బుజ్జిగాడు జాలిగా అన్నాడు. వాడి పంతం చూసి సావిత్రికీ పంతం పెరిగింది.

చూస్తుండగానే ఆమె చేతిని దీపం మీద పెట్టి ఉంచేసింది. చురుక్కు మంది చెయ్యి.

బుజ్జిగాడిలో చలనం లేదు. అలా చూస్తూ ఉండిపోయాడు.

ముసలావిడకి అంతా అగమ్యగోచరమై పోయి అవాక్కయి పోయింది.

చర్మం కాలిన వాసన గదిలో గుప్పుమంది.... బుజ్జిగాడు పరిగెట్టుకుని వెళ్ళి తన తల్లి చేతిని తీసేసాడు.

"అమ్మా నాకు నమ్మకం లేదంటే వినవేం?"... భోరున ఏడ్చేశాడు.

ముసలావిడ బిడ్డడ్ని ఒడిలోకి చేరదీసి,

"భడవా... నమ్మకం లేకపోతే మరి అమ్మ చెయ్యి ఎందుకు తీసేశావ్... అమ్మ చెయ్యి కాలిపోతేనేం అని ఊరుకో గలిగావా! నమ్మకం అంటే అదేరా తండ్రీ... నీ తల్లిమీద నీకున్న ఆపేక్ష ఎలాంటిదో, నీ తల్లికి నీమీద ఉన్న ఆపేక్ష అలాంటిదే. అదే ప్రేమ... అదే నమ్మకానికి ముందు మెట్టు."

"నానమ్మా... అమ్మ చేతికి మందు పూ యవ్వూ..." వాడు వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు

"నే పెడతా... ముందు నువ్వు ఆ పుస్తకం తీసుకుని కళ్ళ కద్దుకో... ఊ ..లే..." వాడు బయటికి వెళ్ళాడు.

"సావిత్రి... నువ్వు చేసిన పని బాగా లేదు. పిల్లల్ని ఓపికతో లాలించి, నచ్చచెప్పి మలుచుకోవాలి. నేను పాతకాలపు దానినే అనుకో ఆరుగురి పిల్లల్ని పెంచడం ఎంత కష్టమో ఆలోచించావా? ఉన్న ముగ్గురితోనే ఇలా తంటాలు పడిపోతున్నావ్... నాకు నమ్మకం లేదని... వాడు చంటి వెధవ ఎందుకన్నాడో ఆలోచించావా?... ఆ ఆలోచనకి కారణం మనమే... మన పెద్ద వాళ్ళమే...ఆ మాట 'నాకు నమ్మకం లేదే' అని ఎవరో అనడం వాడు విన్నాడు. అరిందాలా అది నీమీద ప్రయోగించాడు. అరిందాలా అనడంతో నీ మనసుకి గుచ్చుకుంది. నీ పొరపాటు నీకు అర్థమై వాడికి నచ్చచెప్పే ఓర్మిలేక నిష్కారంగా చెయ్యి కాల్చుకున్నావ్..."

అలమార నుండి వెన్నముద్ద దాచిన గిన్నె తీస్తూ అంది...

రావ్ స్కూటరు శబ్దం విని కళ్ళు తుడుచుకుంది సావిత్రి.

సోఫాలో కూర్చుని కళ్ళ వెంట నీళ్ళు కారుస్తూ పుస్తకం గుండెలకు అదుముకుంటున్న బుజ్జి గాడిని బయట కిటికీలోంచే చూశాడు రావ్.

"మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ వంట గది వైపు నడిచాడు.

"సావిత్రీ... వాడొచ్చే వేళయ్యింది... ఇదంతా తెలిస్తే వాడి మనసు బాధ పడుతుంది?... పిల్లలలో మార్పు రావడానికి మనం చెయ్యాల్సింది ఇలా కాదమ్మా..."

"ఏం చేస్తున్నారూ?" అంటూ రావ్ గదిలోకి వచ్చాడు. సావిత్రి అరచెయ్యి మూసుకోవాలనుకుని "అబ్బ!" అంది.

"ఏమైంది?"

"చిన్న చురక... ఫరవాలేదు... అత్తయ్యగారు వెన్న పెట్టారు..."

"బాబా, బాబా, అమ్మేమో..." ఏదో చెప్ప బోయాడు బుజ్జి. తల్లి ముఖం చూసి ఆగి పోయాడు.

"అమ్మా, నాకు నమ్మకం కలిగిందే... ఇదిగో సరస్వతీదేవిని కళ్ళకద్దుకుంటున్నా!" అంటూ పుస్తకం అద్దుకున్నాడు. కన్నీటి చారికలు వాడి బుగ్గలమీద కనబడుతూనే ఉన్నాయి.

"బుజ్జీ!" సావిత్రి పిల్ల వాడిని కౌగిలించుకుంది.

-ఏమైందని అడగలేదు రావ్.

సావిత్రి చెబుతుందన్న నమ్మకం అతనికి ఉంది.

రిషి పంథాలో సల్మాన్‌ఖాన్

క్రొత్త అమ్మాయిలతో నటించటంలో రిషికపూర్ రికార్డు సృష్టించాడు. అదే రీతిలో సల్మాన్‌ఖాన్ కూడా నడుస్తున్నాడట. భారతీయ చలన చిత్ర 75 ఏళ్ల చరిత్రలో పెద్దగా హిట్ అయిన 'మైనే ప్యార్‌కియా' చిత్రం నుంచి యిప్పుడు ఫీల్డ్లో వున్న మాధురి, జుహీ, నీలంలను వదిలేసి కొత్త వాళ్లను బుక్ చేసుకుంటున్నాడు. రిషి రికార్డును సల్మాన్ బద్దలు కొట్టాలనుకుంటున్నాడేమో! మరి రిషి ఏం చేస్తాడో?